దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారికి నివాళి

కామారెడ్డి/బాన్సువాడ, జనవరి 30 : ఎస్పీ సింధూశర్మ ఆదేశానుసారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన అమరులైన వారికోసం గురువారం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి ప్రాణత్యాగం చేసి అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం వారిని స్మరించుకొనేందుకు రెండు నిమిషాలు మౌనం పాటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహ్మద్ అప్సర్, ఆఫీస్ సూపరింటెండెంటులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు తిరుతయ్య, జార్జ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టరులు నవీన్ కుమార్, కృష్ణ, పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి సిబ్బం దితో కలిసి, బాన్సువాడ ప్రభుత్వ మాతా శిశు దవాఖానలో డీసీహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ వర ప్రసాద్, గిర్దావరి ఆశోఖ్, ఆర్ఎంఓ సుజాత, డాక్టర్ శ్రీలత, తదితరులు ఉన్నారు.

ఇన్వర్టర్ ఏర్పాటుకు విరాళం

మాచారెడ్డి, జనవరి 30 : పాల్వంచ మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్‌లో ఇన్వర్టర్ ఏర్పాటు కోసం గ్రామానికి చెందిన మాధవరెడ్డి తనమామ తిమ్మన్నగారి రాజిరెడ్డి జ్ఞాపకర్థ రూ.60 వేలు విరాళంగా అందజేశారు. పాఠశాలలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. కరెంట్ కోతలతో కంప్యూటర్లు పాడవకుండా ఇన్వర్టర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సంప్రదించగా మాధవరెడ్డి స్పందించి విరాళం అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన

మాచారెడ్డి, జనవరి 30 : మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలనపై గురువారం అవగాహన కల్పించారు. వ్యాధి ఎలా సోకుతుంది, దాని నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరీ, లత, ఆశ వర్కర్ కల్పన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కామారెడ్డి, జనవరి 30 : తాళం వేసిన ఇంటి తలుపులు పగులగొట్టి బంగారం, వెండి, నగదు ఎత్తుకెళ్లిన ఘటన కామారెడ్డి పట్టణంలోని జయశంకర్ కాలనీలో చోటు చేసుకున్నది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ కాలనీకి చెందిన నిమ్మ రాజశేఖర్‌రెడ్డి మాఘ అమావాస్య సందర్భంగా కూడెల్లి వెళ్లడానికి అక్క దగ్గరికి గర్గుల్‌కు బుధవారం మధ్యాహ్నం వెళ్లారు. తిరిగి గురువారం ఇంటికి వచ్చేసరికి తలుపు పగులగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా సామాన్లు అన్ని చిందరవందరగా పడిఉన్నాయి. వెంటనే పోలీసులకు సమాచారమివ్వగా క్లూస్ టీం సభ్యులు వచ్చి వివరాలు సేకరించారు. బీరువాలో ఉన్న 30 వేల నగదు, మూడు తులాల బంగారం, 10 తులాల వెండి చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. సీసీ కెమెరాల వివరాలు దొరకకుండా హార్డ్‌డిస్క్ కూడా ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'హెచ్ఐవీ ఎయిడ్స్'పై అవగాహన

రాజంపేట్, జనవరి 30 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జల్ జీవన్, ఉమెన్స్ ఎంపవర్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణులకు హెచ్ఐవీ ఎయిడ్స్‌పై మండల వైద్యాధికారిణి విజయలక్ష్మి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రసవం అనంతరం ముర్రుపాల ప్రాముఖ్యత, పిల్లల పోషకాహార లోపం గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, స్టాఫ్‌నర్సులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బూటకపు హామీలతో కాంగ్రెస్ వంచన

బాన్సువాడలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లింగంపేటలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిలో..

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 30 : జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. బూటకపు హామీలతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని అన్నారు. డిక్లరేషన్, గ్యారెంటీల పేరుతో 420 హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు గడిచినా వాటిని అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. కామారెడ్డిలోని గాంధీ గంజ్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కుంబాల రవియాదవ్, మాజీ కౌన్సిలర్లు కృష్ణాజీరావు, నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ, భానుప్రసాద్, లింగారావు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని గాంధీ చౌక్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు 420 హామీల వినతిపత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మోచి గణేశ్, విద్యార్థి సంఘం నాయకుడు సాయిబాబా, నాయకులు చాకలి సాయిలు, గౌస్, మహేశ్, రమేశ్ యాదవ్, శివసూరి, శంకర్, డేవిడ్, మొగులయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు గుడిసెల నర్సింహులుగౌడ్, టేకూర్ల సాయిలు, వెంకట్, శేఖర్, బత్తుల నర్సింహులు, కపిల్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించిన బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డి పట్టణంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, ఆదిమూలం సతీశ్‌కుమార్ వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి, వెల్లుట్ల సొసైటీ అధ్యక్షులు నర్సింహులు, సాయిలు, బీఆర్ఎస్ నాయకులు శ్రావణ్‌కుమార్, సురేందర్, బబ్లూ, ఇమ్రాన్, బర్కత్, అబ్దుల్ అలీ, రాజయ్య, అరవింద్ తదితరులున్నారు. గాంధారిలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాధాబలరాం, రెడ్డి రాజు, శ్రీనివాస్, సయ్యద్ ముస్తాఫా, రమేశ్, సురేశ్, సంతోష్, సాయిలు, రవి, సాయిలు, కృష్ణ, గౌస్, రవి, జాకీర్ తదితరులు ఉన్నారు. రామారెడ్డి మండల కేంద్రంతోపాటు పోసానిపేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గాంధీ విగ్రహానికి మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి సీనియర్ నాయకులతో కలిసి పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు పడిగెల శ్రీనివాస్, బానూరి నర్సారెడ్డి, బండి శ్రీనివాస్, టంకరి లింగం, తిరుపతి, ల్యాగల మహిపాల్, పోతునూరి ప్రసాద్, పార్టీ కార్యర్తలు పాల్గొన్నారు. లింగంపేట మండలం భవానీపేట, లింగంపేట గ్రామంతోపాటు తాడ్వాయిలో గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, గ్రామ అధ్యక్షుడు సాయిరాం, నాయకులు సాయిలు, వెంకటి, నర్సింహులు, కొండలక్ష్మణ్, గంగారాం, శ్రీకాంత్, యూసుఫ్, సందీప్, శ్రీనివాస్, పరంధాములు, పండరి, సంజీవులు, మనోహర్, ఆకుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోసానిపేట్‌లో..

గాంధారిలో..

నస్రుల్లాబాద్‌లో..

40 జిలెటిన్ స్టిక్స్ స్వాధీనం

– మాజీ కౌన్సిలర్ భర్తపై కేసు నమోదు

బాన్సువాడ, జనవరి 30 : పట్టణంలోని బండాగల్లీలో జిలెటిన్ స్టిక్స్ లభించాయి. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ భర్త నర్సుగొండ బండాగల్లీలోని తన సొంత ప్లాటులో బండారాళ్లను తొలగించేందుకు 40 జిలిటిన్ స్టిక్స్, వైర్లతో ప్రయత్నించగా చుట్టు పక్కల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఘటనా స్థలంలో అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను వినియోగించడంతో నర్సుగొండపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ అశోక్ తెలిపారు. 40 జిలెటిన్ స్టిక్స్, నర్సుగొండను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ శానిటేషన్ అధికారి సతీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

సైన్స్‌ఫేర్ ప్రారంభం

భిక్కనూరు, జనవరి 30 : మండల కేంద్రంలోని చైతన్య పాఠశాలలో సైన్స్‌ఫేర్‌ను గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన 100కుపైగా సైన్స్ ప్రాజెక్టులను వీక్షించి అభినందించారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, భీంరెడ్డి, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీరామ్ వెంకటేశ్, భిక్షపతి, రాజాబాబుగౌడ్, రవీందర్, కరస్పాండెంట్ రేణు కుమార్, హెడ్ మాస్టర్ అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

కామారెడ్డి, జనవరి 30 : రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జిల్లా కేంద్రంలోని ఆర్కిడ్స్ పాఠశాల నుంచి ఐదుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. అవినాశ్, అమర్‌తేజ, దీప్తి, మధుప్రియ, బిందుశ్రీని గురువారం పాఠశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ గోవర్ధన్‌రెడ్డి జ్ఞాపికలతో అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి, పీఈటీలు సంతోష్ కుమార్, సరిత, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

బాన్సువాడ టౌన్, జనవరి 30 : బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామ మున్నూరు కాపు యూత్ గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉమ్మడి మండలాల అధ్యక్షుడు సాయికృష్ణ పటేల్ తెలిపారు. యువత అధ్యక్షుడిగా బొగుడమీద సాయి పటేల్, కార్యవర్గ సభ్యులుగా ధరమ్‌తేజ, రెంజర్ల అనిల్, నవీన్ తదితరులు ఎన్నుకున్నట్లు తెలిపారు.

అన్న మరణం తట్టుకోలేక తమ్ముడి మృతి

మాచారెడ్డి, జనవరి 30 : అనారోగ్యంతో అన్న మృతి చెందడంతో తమ్ముడి హృదయం తల్లడిల్లింది. మూడో రోజు పిట్టకు పెట్టిన రాత్రి అన్న మృతి తట్టుకోలేక తమ్ముని గుండె ఆగింది. ఈ ఘటన మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మల్కాపురం నరసింహారెడ్డి (75) అనారోగ్యానికి గురై మూడు రోజుల క్రితం మరణించాడు. తమ్ముడు అంజల్‌రెడ్డి(65) అన్న మరణం తట్టుకోలేక గుండె పోటుతో మృతిచెందాడు. రెండు రోజుల వ్యవధిలో అన్నదమ్ములు మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

నస్రుల్లాబాద్, జనవరి 30 : బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామం వద్ద గురువారం బైక్ అదుపుతప్పి కింద పడడంతో ఇద్దరికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. కోటగిరి మండలం కారేగాం గ్రామానికి చెందిన రాజు, భూమేశ్ బాన్సువాడకు వెళ్లి పని పూర్తి చేసుకుని కారేగాం వెళ్తుండగా కిష్టాపూర్ గ్రామం వద్ద బైక్ అదుపుతప్పడంతో ఇద్దరికి గాయాలు కాగా 108 వాహనంలో బాన్సువాడ దవాఖానకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు

కామారెడ్డి రూరల్, జనవరి 30 : వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపొద్దని జిల్లా రవాణా శాఖ ముఖ్య అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం ఏమిటని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పిన విద్యార్థులు సాయి, సన్నీలకు హెల్మెట్ అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం గీత, రవాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ప్రత్యేకాధికారిగా జేసీ

బాధ్యతలు తీసుకుంటున్న జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్‌రెడ్డి

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 30: ఎల్లారెడ్డి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానన్నారు. మున్సిపల్ పరిధిలోని ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకుంటానని, సమస్యల పరిష్కారానికి ప్రజలు తనను ఎల్లవేళలా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఆయన తోపాటు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

లింగంపేట, జనవరి 30 : మండలంలోని లింగంపల్లి గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కొత్త సావిత్రికి రూ.60వేలు, కుమ్మరి సృజనకు రూ.15,500 విలువైన చెక్కులను పార్టీ నాయకులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, సంతోష్, భాను, నారాయణ, హరీశ్, శ్రవణ్, బాలయ్య తదితరులు ఉన్నారు.

గాంధీ వర్ధంతి సందర్భంగా పోలీసుల నివాళులు

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 30: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బొజ్జ మహేశ్ ఆధ్వర్యంలో పోలీసులు నివాళులు అర్పించారు. స్టేషన్ ఆవరణలో గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. జాతిపితగా మహాత్మాగాంధీ చూపించిన అహింసా మార్గంలో ప్రతీ ఒక్కరూ ముందుకు నడవాలన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి స్టేషన్ పోలీసులు ఉన్నారు.

వాహనదారులకు పూలు అందించిన ఎస్సై

రోడ్డు భద్రత పాటిస్తున్న వాహనదారులకు పుష్పాలు ఇస్తున్న ఎస్సై

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 30: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవా సందర్భంగా ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేశ్ భద్రత పాటించిన వాహనదారులకు పుష్పాలు ఇచ్చి అభినందించారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణ శివారులో ఆయన పోలీసు సిబ్బందితో కలిసి ట్రాఫిక్ రూల్స్‌ను, రోడ్ సేఫ్టీని పాటిస్తూ వాహనాలు నడిపిస్తున్న వారిని గుర్తించి వారికి పుష్పాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు వాహనదారులకు రోడ్డు భద్రత విషయాలను వివరించారు. ఆయనతో పాటు ఎల్లారెడ్డి పోలీసు సిబ్బంది ఉన్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రభాకర్

నాగిరెడ్డిపేట, జనవరి 30: వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి ఇబ్బందులును గుర్తించేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో సాయిలు, ఆయా గ్రామాల గ్రామ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

బెల్టుషాపుపై ఎక్సైజ్ అధికారుల దాడి

బెల్టుషాపు యజమానిని హెచ్చరిస్తున్న ఎక్సైజ్ సీఐ

లింగంపేట, జనవరి 30: మండల కేంద్రంలో కర్రె సోమాగౌడ్ అనే వ్యక్తి నిర్వహిస్తున్న బెల్టు షాపుపై ఎక్సైజ్ అధికారులు దాడి చేశారు. ఇండ్ల మధ్యన బెల్టుషాపు నిర్వహించడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లింగంపేట మాజీ ఎంపీపీ గరీబున్నీసా నయీం ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో గురువారం ఉదయం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడి చేశారు. మండల కేంద్రంలో అక్రమంగా బెల్టుషాపు నిర్వహిస్తున్న సోమాగౌడ్‌ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయనున్నట్లు సీఐ షాకీర్ తెలిపారు. బైండోవర్ అనంతరం తిరిగి బెల్టు షాపు నిర్వహిస్తే కేసు నమోదు చేసి జైలుకు పంపనున్నట్లు హెచ్చరించారు.

బెల్టు షాపుపై దాడి చేసిన అధికారులు ఇంట్లో నిల్వ ఉన్న మద్యం బాటిళ్లను సీజ్ చేయకుండానే హెచ్చరించి వదిలేయడం ఏమిటని స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. స్థానికుల ప్రశ్నకు సమాధానం చెప్పకుండా అధికారులు వెళ్లిపోవడంతో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

చిరుత దాడిలో లేగదూడ మృతి

చిరుత దాడిలో మృతి చెందిన లేగదూడను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

లింగంపేట, జనవరి 30: మండలంలోని లింగంపల్లి గ్రామంలో చిరుత దూడపై దాడి చేసిన ఘటన చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన చౌడం స్వామి తన ఆవులు, దూడలను గ్రామశివారులో ఉన్న గుడిసెలో బుధవారం రాత్రి కట్టివేశాడు. రాత్రి చిరుత దూడపై దాడిచేసి చంపి తిన్నది. దూడను చంపిన విషయాన్ని గుర్తించిన రైతు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా ఘటనా స్థలాన్ని అటవీశాఖ సెక్షన్ అధికారి వినోద్, బీట్ అధికారులు లింగయ్య, చంద్రశేఖర్ సందర్శించారు. పశువైద్య సిబ్బందితో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు సమాచారం అందించనున్నట్లు తెలిపారు.

సోయా రైతులు ఆందోళన చెందకండి : ఎమ్మెల్యే



వ్యవసాయ సహాయ మంత్రి భగీరథ్ చౌదరికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

బిచ్కుంద, జనవరి 30 : సోయా పండించిన రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, చివరి గింజ వరకూ కొనుగోలు చేసే బాధ్యత తనదని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నా రు. మద్నూర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో కొనుగోలు కేంద్రం మూత పడడంతో మద్నూర్, డోంగ్లీ మండలాలకు చెందిన రైతుల సోయా పంట దాదాపు 8 వేల క్వింటాళ్ల వరకు మిగిలి పోవడంతో ఈనెల 26న మిగిలిన సోయా పంట కొనుగోలు చే యాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మార్క్‌ఫెడ్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ విషయమై గురువారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి భగీరథ చౌదరి, వ్యవసాయ శాఖ కార్యదర్శి దేవేశ చతుర్వేదిని ఎమ్మెల్యే కలిసి విజ్ఞప్తి చేశారు. వారు సానుకూలంగా స్పందించి రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేసి కొనుగోలు చేసేలా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కార్యదర్శి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మద్నూర్ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనూ పటేల్, డోంగ్లీ మండల అధ్యక్షుడు రాజు పటేల్ ఉన్నారు.

పాఠశాలలు తనిఖీ చేసిన ఎంఈవో

లింగంపేట, జనవరి30: మండలంలోని గట్టుమైసమ్మ తండా, సురాయిపల్లి తండా, కొట్టాల్ గడ్డ తండాలోని ప్రభుత్వ పాఠశాలలను ఎంఈవో షౌకత్ అలీ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు పట్టిక తనిఖీ చేశారు. ఆటోమెటెడ్ పర్మినెంట్ అకాడమీ అకౌంట్ రిజిస్టర్ (అపార్)ను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. బేస్‌లైన్, మిడ్‌లైన్, ఎఫ్ఏ1, ఎఫ్2, ఎఫ్3, ఎస్ఏ1 పరీక్షల మూల్యాంకన వివరాలు, ఎఫ్ఎల్ఎన్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుజాత, మురళీకృష్ణ, మహిపాల్ తదితరులు ఉన్నారు.

వేతనాలు, పేస్కేల్ ఇప్పించాలని వినతి

వినతిపత్రం అందిస్తున్న ఉపాధి సిబ్బంది

నాగిరెడ్డిపేట, జనవరి 30 : తమకు మూడు నెలల వేతనాలతో పాటు పేస్కేల్ కల్పించాలని కోరుతూ ఉపాధిహామీ సిబ్బంది ఎంపీడీవో ప్రభాకర్‌కు గురువా రం వినతిపత్రం అందించి నిరసన తెలి పారు. మూడు నెలలుగా వేతనాలు ఇవ్వ కుంటే తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు త్వరగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏపీవో సాయిలు, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

రెడ్డిపేట్ లో పశువైద్యశిబిరం

రామారెడ్డి, జనవరి 30 : మండలంలోని రెడ్డిపేట్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాంచందర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులు 15 నెలలకు ఒక్క ఈత ఈనేలా ప్రణాళికతో ఉండాలని సూచించారు. పశువు సకాలంలో ఎదకు రావాలంటే వాటికి నట్టల మందు, మినరల్ మిక్చర్ లాంటివి తప్పకుండా వాడాలన్నారు. కార్యక్రమంలో వీఎల్‌వో శ్రీనివాసరావు, కొండల్‌రెడ్డి, నారాయణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రారంభం

చెక్కును అందజేస్తున్న టీజీబీ జనరల్ మేనేజర్ అనిల్

గాంధారి, జనవరి 30: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ బ్యాంకును బ్యాంకు జనరల్ మేనేజర్ అనిల్ గురువారం ప్రారంభించారు. మండల కేంద్రంలో టీజీబీ ఖాతాదారుల సౌకర్యార్థం పాత భవనం నుంచి స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న నూతన భవనంలోకి మార్చారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 194 మహిళా సంఘాలకు రూ.35 కోట్ల రుణాలకు సంబంధించిన చె క్కును సభ్యులకు అందజేశారు. గాంధారి ఎస్సై ఆంజనేయులు, ఆర్ఎం నవీన్, డీపీఎం రవీందర్, బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఏపీఎంలు గంగారాజు, రాజిరెడ్డి, సాయిలు, శ్రీనివాస్ తదితరులున్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

పెద్ద కొడప్‌గల్,జనవరి 30 : పిట్లం మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ చౌరస్తాలో గురువారం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి వాహనాలు తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఏఎస్సై లింబాద్రి హెచ్చరించారు. వాహనాల పత్రాలు వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

సాయిలు (ఫైల్)

బిచ్కుంద, జనవరి 30 : వ్యక్తి అదృశ్యమైన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై మోహన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నివాసముంటున్న గాండ్ల సాయిలు(45) జూలై 5వ తేదీన మండలంలోని ఖత్‌గావ్ గ్రామానికి చెందిన తన అక్క సావిత్రి ఇంటికి విందుకు వెళ్లి తిరిగి రాలేదు. సాయిలు తిరిగి రాకపోవడంతో తల్లి అంజవ్వ, అతని భార్య అనితను విచారించగా రాలేదని తెలిపారు. అతడు ఇంటినుంచి వెళ్లినప్పుడు గోధుమ రంగు చొక్కా , నలుపు రంగు ప్యాంటు ధరించాడు. గురువారం తల్లి అంజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే ఎస్సై మోహన్‌రెడ్డి 8712686176, సీఐ నరేశ్ 8712686175 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

పుల్కల్‌లో మరొకరు..

శివయ్య (ఫైల్)

బిచ్కుంద, జనవరి 30 : మండలంలోని పుల్కల్ గ్రామానికి చెందిన మేదరి శివయ్య(55) అదృశ్యమైనట్లు ఎస్సై మోహన్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శాపూర్ గ్రామంలో నివాసముంటున్న తన కొడుకు బాలరాజ్ వద్దకు హోలీ పండుగకు 20 రోజుల ముందు వెళ్లి తిరిగి పుల్కల్ గ్రామానికి వచ్చాడు. గ్రామంలో రెండు రోజులు ఉండి మే 26న ఎవరికీ చెప్పకుండా ఇంటికి తాళం వేసి వెళ్లాడు. ఇంట్లోంచి వెళ్లేటప్పుడు లేత నారింజ రంగు చొక్కా, మెరూన్ రంగు ప్యాంటు ధరించాడు. అతన్ని వెతుకుతున్నా ఆచూకీ లభించకపోవడంతో గురువారం అతని కుమారుడు బాలరాజ్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

రజిత (ఫైల్)

లింగంపేట, జనవరి 30 : మండలంలోని సజ్జన్‌పల్లి గ్రామానికి చెందిన మూగురి రజిత (39) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. ఈ నెల 25వ తేదీన మూగురి శ్రీనివాస్, రజిత దంపతులు లింగంపేటలో పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళుతుండగా కరీంనగర్ డెయిరీ వద్ద ఎదురుగా అతివేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొన్నది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందింది. మృతురాలి భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలి

గాంధారి, జనవరి 30: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశం, విద్యాబోధన, హాస్టల్ వసతులపై గురువారం పాఠశాల ఉపాధ్యాయులు మండలంలోని పలు తండాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేశ్ చంద్రసిర్వి మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల కోసం ప్రభుత్వం గిరిజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్‌లో విద్యాబోధనతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నదని తెలిపారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.